# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

## - పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**ములుగు, జూలై 18, (తెలంగాణ దిశ)** :రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

## -మందుముల పరమేశ్వర్‌రెడ్డి




**ఉప్పల్, జూలై 18, (తెలంగాణ దిశ)** :సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలుక శైలజ రూ. 60 వేలు, శివరాత్రి నరేష్ రూ. 47 వేలు,పూజల ప్రతాప్ రూ. 60 వేలు,ముదిగొండ సుభద్ర రూ. 60 వేలు,కే వెంకటేష్ రూ. 55 వేలు,ఎంవి ముత్తు రూ. 60వేలు, పింకీ దేవి రూ. 39 వేలు, తిరుపతి రాధిక రూ. 36 వేలు, కె. అప్పారావు రూ. 60 వేలుచొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,హబ్సి గూడ డివిజన్ అధ్యక్షుడు జి. విజయకుమార్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగంరెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, విట్టల్ నాయక్, లూకాస్, గరిక సుధాకర్, అశోక్, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్, లింగం, రాజన్న, బోడిగా మల్లేష్, ప్రశాంత్, మోహన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం




**కుత్బుల్లాపూర్, జూలై 18, (తెలంగాణ దిశ)** :ప్రగతి నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురు, శుక్ర వారాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, ప్రముఖ సైంటిస్ట్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కె. ప్రశాంత్ కుమార్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహులు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్, జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు. డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ జంక్ ఫుడ్స్ తదితర ఆహార పదార్థాలు తీసుకున్న తర్వాత సరైన పద్ధతిలో పళ్ళు శుభ్రం చేసుకోకపోవడం వల్ల చిన్న వయసులోనే పిల్లలకు పళ్ళు పుచ్చుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు సిహెచ్ ఎం చారి, కే శంకర్రావు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





**నాగారం, జూలై 18, (తెలంగాణ దిశ)** :100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం నాగారం పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికలో భాగంగా 47వ రోజు బోగారం వార్డు కార్యాలయం ప్రాంగణంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాప్రా ఆశోక్ హాస్పిటల్, బోధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో సానిటేషన్ సిబ్బంది సహా 50 మందికి పైగా స్థానికులు చురుకుగా పాల్గొన్నారు. శిబిరంలో కంటి, చెవి, దంత పరీక్షలు, ఈసీజీ, బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెజర్, ఫిజియోథెరపీ వంటి ఆరోగ్య సేవలను అందించారు. అనుభవజ్ఞులైన వైద్యులు నిర్దిష్ట పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం గ్రామస్థులకు ఆరోగ్యపరంగా ఉపయోగపడటమే కాకుండా, వారి ఆరోగ్యంపై అవగాహన పెంచే దిశగా కీలకంగా నిలిచింది. వంద రోజుల ప్రణాళికలో భాగంగా నాగారం పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సంతోష్ కుమార్, వార్డు ఆఫీసర్ ధర్మా రెడ్డి, ఇతర వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆశోక్ హాస్పిటల్, బోధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ మహిళ లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ





**కుత్బుల్లాపూర్, జూలై 18, (తెలంగాణ దిశ)** :ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా సుమారు 200 మంది మైనారిటీ మహిళలకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో కుట్టు మిషన్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# టీఎస్ జెయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా రజిత



**బచ్చన్నపేట, జులై 18, (తెలంగాణ దిశ)** : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్ట్ పోచంపల్లి రజిత శ్రీనివాస్ ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ సమావేశం ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ప్రతి పాదన మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆమె ఎన్నికను ప్రకటించారు. రజితతో పాటు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజనిని ఎన్నుకున్నారు. అలాగే టీఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్ట్ నేతలు పాల్గొన్నారు.

# వర్షాల ప్రభావం కారణంగా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## - సుకృత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జూలై 18 (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్నందున శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి బస్తీలలో ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుకృత రెడ్డి శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆమె మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించి ఎక్కడికక్కడ రోడ్డుమీద చెత్తకుప్పలు లేకుండా దగ్గరుండి సిబ్బందితో క్లీన్ చేయించారు. ఈ కారణంగా చెత్తకుప్పలు ఎక్కువగా పోగు పడితే అవి దోమల వృద్ధికి దారితీసి పరోక్షంగా స్థానిక ప్రజల ఆరోగ్యాలకు హాని చేస్తాయని ఆమె వివరించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం నిర్దేశించిన విధంగా అన్ని బస్తీలలో దోమల నివారణకు పాగింగ్ చేపట్టాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆమె కౌసల్య కాలనీ, బాచుపల్లి, రాజీవ్ గురుకల్ప తదితర ప్రాంతాలలో పర్యటించి పరిసరాల శుభ్రత విషయంలో రాజీ పడొద్దు అని సిబ్బందిని ఆదేశించారు.

# ఘనంగా సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, జూలై 18, (తెలంగాణ దిశ)**మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కార్యకర్తలు జగదీశ్వర్ రెడ్డిచే కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ వెంట నడిచి ఉద్యమ చైతన్య పతాక జగదీశ్వర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజల బాధల గాథల ప్రతిధ్వని కరెంటు చీకట్లను పారదోలిన యోధుడన్నారు. మొక్కవోని నిబద్ధత చెక్కుచెదరని సహసం జగదీశ్వర్ రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**కుషాయిగూడ, జూలై 18, (తెలంగాణ దిశ)** :కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా కుషాయిగూడ ఇన్ స్పెక్టర్ భాస్కర్ రెడ్డి హెచ్ బి కాలనీ ఫేస్ - %శ్రీశ్రీ%, రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసులతో సైబర్ నేరాల అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో భాగంగా కాలనీవాసులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కలిపించారు. సైబర్ క్రైమ్ బారిన పడకుండా తగిన సూచనలు సలహాలు అందించారు. అంతే కాకుండా కాలనీలలో సీసీ కెమెరాలు అమర్చడం వలన నేరాల నియంత్రణ, నిఘా పటిష్టంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు తమ పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణకు, శాంతియుత సమాజానికి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు కు ఘనంగా స్వాగతం



**కుత్బుల్లాపూర్, జూలై 18 (తెలంగాణ దిశ)** :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు శుక్రవారంమెదక్ పర్యటనకు వెళుతున్న సందర్భంగా దుండిగల్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. పార్టీ మేడ్చల్ జిల్లా బిజెపి కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బిజెపి రూరల్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షురాలు, భౌరంపేట మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, బాచుపల్లి మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, దుండిగల్ మున్సిపల్ బిజెపి కృష్ణారెడ్డి, పీసర కృష్ణారెడ్డి, శిల్ప, ఆకుల విజయ్, నరసింహ చారి, శ్యామ్ రావు, నల్ల రామచంద్రారెడ్డి, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టిన బైక్, కార్ అక్కడికక్కడే మృతి చెందిన మహిళ

**కుత్బుల్లాపూర్,జూలై 18 (తెలంగాణ దిశ)** :రోడ్డు దాటుతున్న మహిళను మొదట బైక్, అనంతరం కార్ ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృత్యువాత పడింది. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం మెదక్ జిల్లా రాజంపేటకు చెందిన రేణుక (43) శుక్రవారం బాచుపల్లి లో నివసించే తన కూతురు వద్దకు వస్తుంది. ప్రయాణంలో భాగంగా ఆమె బాచుపల్లి వీఎన్నార్ విజ్ఞాన జ్యోతి కళాశాల వద్ద రోడ్డు దాటుతుంది. అదే సమయంలో వేగంగా దూసుకు వచ్చిన బైక్ రోడ్డు దాటుతున్న రేణుకను బలంగా ఢీకొట్టాడు. దీంతో ఆమె నడిరోడ్డుపై పడిపోయింది. ఆ వెంటనే అతివేగం గా వచ్చిన కారు కూడా రోడ్డుపై పడిపోయిన రేణుక పైనుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలై, రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మరణించింది. పోస్టుమార్టం నిమిత్తం బాచుపల్లి పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బోనాల పండుగ ఏర్పాట్లకు విరాళం అందజేత



**కుషాయిగూడ, జూలై 18, (తెలంగాణ దిశ)** :కుషాయిగూడ పోచమ్మ దేవస్థానంలో ఈనెల 20 బోనాల సందర్భంగా ఏర్పాట్ల కోసం శుక్రవారం ఆలయ ప్రాంగణంలో బోనాల ఉత్సవ నిర్వాహకులకు మారుతీ మిత్ర మండలి ఆధ్వర్యంలో రూ. 10 వేల విరాళం అందజేశారు. అదే విధంగా ఆలయంలో గడియారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మారుతీ మిత్ర మండలి సభ్యులు హనుమంతు, మచ్చ బాబు, వేణు గోపాల్ చారి, నాలచర్ల ఈశ్వర్, జనార్ధన్, శివ, శ్రీనివాస్, రాజేష్, ఆంజనేయులు, కాసుల సురేష్, అనిల్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

